సాక్షి
కాకినాడ

ఆదివారం । 16 । జూలై । 2023



రూ.50,767 విరాళం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో నిత్యాన్నదానానికి ఆదినారాయణ, సత్యవతి దంపతులు (పొదలాడ) శనివారం రూ.50,767 విరాళం సమర్పించారు.



రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

ఏలూరు పోలీసు రేంజి పరిధిలో రౌడీషీటర్లపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ మేరకు డీఐజీ అశోక్ కుమార్ ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. - 8లో

డెల్టాలకు 10,200 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టాలకు శనివారం 10,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు 3,600, సెంట్రల్ 2,600, పశ్చిమ డెల్టాకు 4 వేల క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద గోదావరి నీటిమట్టం 10.50 అడుగులకు చేరింది.

న్యూస్‌రీల్

రత్నగిరిపై భక్తుల రద్దీ



సత్యదేవుని వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం: వేలాదిగా తరలివచ్చిన భక్తులతో రత్నగిరి శనివారం కిటకిటలాడింది. సత్యదేవుని ఆలయ ప్రాంగణం, వ్రత మండపాలు, క్యూలు భక్తులతో నిండిపోయాయి. స్వామివారిని దర్శించిన అనంతరం భక్తులు సప్తగోకులంలో గోవులకు ప్రదక్షిణ చేశారు. రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి, పూజలు, ప్రదక్షిణలు చేశారు. వ్రతాలు 1,500 జరిగాయి. సుమారు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.30 లక్షల ఆదాయం సమకూరింది. సుమారు 5 వేల మంది భక్తులకు నిత్యాన్నదాన పథకంలో భోజనం పెట్టారు.

శృంగార వల్లభుని సన్నిధిలో భక్తుల కోలాహలం



ప్రత్యేకాలంకరణలో శృంగార వల్లభ స్వామి

పెద్దాపురం: తొలి తిరుపతిలోని స్వయంభూ శృంగార వల్లభస్వామి ఆలయం శనివారం భక్తులతో రద్దీగా మారింది. సుమారు 6 వేల మంది భక్తులు తరలివచ్చారు. టిక్కెట్లు, అన్నదానం, కేశఖండన ద్వారా స్వామి వారికి రూ.3,05,819 ఆదాయం సమకూరిందని ఈఓ పులి నారాయణమూర్తి తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన నూతన దంపతులకు, దాతలకు అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు ఆధ్వర్యాన వేద పండితులు శేషవస్త్రాలతో సత్కరించి స్వామి వారి చిత్రపటాలు అందజేశారు. భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం చేశామని ఈఓ తెలిపారు.

తగ్గింపు ధరలకే నిత్యావసరాలు

కాకినాడ సిటీ: జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఆదేశాలకు అనుగుణంగా నిత్యావసర వస్తువులను తగ్గిపు ధరలకు విక్రయించేందుకు కాకినాడ గాంధీనగర్, ఆర్టీసీ కాంప్లెక్స్ రైతుబజార్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ ప్రసాద్ శనివారం ఈ విషయం తెలిపారు. ఈ కౌంటర్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన బీపీటీ బియ్యాన్ని కిలో రూ.46కు, కందిపప్పు కిలో రూ.136కు ప్రజలకు అందిస్తామని వివరించారు.

శ్రీనివాసా... శ్రీవేంకటేశా



వాడపల్లి ఆలయం వద్ద భక్తుల కోలాహలం

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 36 వేల మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఏడు శనివారాల నోము ఆచరించిన వారు అధిక సంఖ్యలో వచ్చారు. స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మత్స్యావతారంలో స్వామివారికి వివిధ పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. ఆలయానికి వివిధ సేవల ద్వారా రూ.22,00,222 ఆదాయం సమకూరింది.

సమస్యలకు సత్వర పరిష్కారం

- అధికారులకు ఇన్‌చార్జి మంత్రి అప్పలరాజు ఆదేశం
- ప్రతి శనివారం నియోజకవర్గ సమీక్షలు
- జగ్గంపేటతో శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు, చిత్రంలో ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తదితరులు

కాకినాడ సిటీ: అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశాల్లో చర్చించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖల మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అధికారులను ఆదేశించారు. ఇందుకోసం మిషన్ మోడ్ శైలిలో పని చేయాలని చెప్పారు. కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో శనివారం జరిగిన జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షకు ఆయన అధ్యక్షత వహించారు. కాకినాడ ఎంపీ వంగా గీత, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, కలెక్టర్ కృతికా శుక్లా, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మండల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన వివిధ అంశాలపై చర్చించారు. మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ, ప్రతి శనివారం ఎంపిక చేసిన ఒక నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా చర్చించి, తక్షణ పరిష్కారం చూపాల్సిందిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో జగ్గంపేట నియోజకవర్గంపై తొలి సమీక్ష అత్యంత ప్రయోజనకరంగా నిర్వహించామని చెప్పారు. ఈ సమీక్షలో నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న 23 ప్రధాన సమస్యలను గుర్తించామన్నారు. వీటి పరిష్కారంపై సంబంధిత అధికారులు సోమవారం నాటికి కలెక్టర్‌కు నిర్దిష్ట కార్యాచరణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. చర్చించిన సమస్యల్లో అత్యధిక అంశాలు నిధుల అవసరం లేకుండా అధికారుల సమన్వయంతో పరిష్కరించేవే ఉన్నాయని చెప్పారు. వాటిని ఆయా శాఖలు సమష్టిగా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గతంలో చూపిన నిర్లక్ష్యం వల్ల పుష్కలంగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు దెబ్బ తిన్నాయని, వాటి పునరుద్ధరణకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తోందని మంత్రి తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు ఇటీవలే రూ.5.70 కోట్లు మంజూరు చేసిందన్నారు. వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, పనులు సత్వరం చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి నిధులు కేటాయించిందని, వీటితో పాటు నాడు - నేడు, ఉపాధి హామీ పథకం కింద అన్ని పంచాయతీల్లోనూ విస్తృతంగా పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంతటి స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వమూ నిధులు కేటాయించలేదని చెప్పారు. పిల్లల చదువులకు కుటుంబ సభ్యుల వైద్యానికి అప్పుల పాలయ్యే దుస్థితి రాకుండా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి అప్పలరాజు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించాలని సూచించారు. చాలా సమస్యలు ఇప్పుడు కొత్తగా వచ్చినవి కావని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జటిలమై కొనసాగుతున్నవేనని చెప్పారు. వాటిని సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించేలా ప్రజాప్రతినిధులు వివరించాలని అన్నారు. రానున్న 8, 9 నెలల్లో ప్రజా సమస్యలన్నింటికీ పరిష్కారం చూపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉద్యమ స్ఫూర్తితో కృషి చేయాలని మంత్రి అప్పలరాజు కోరారు. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్ల మరమ్మతులు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం, విద్యుత్ అంతరాయాల నివారణ, సరఫరా పటిష్టీకరణ, నిర్మాణం పూర్తయిన పశువైద్యశాలలు, ఇతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, జలకళ, అమృత్ సరోవర్ పనులు, ఏలేరు కాలువలు, లిఫ్ట్ పథకాల నిర్వహణ తదితర సమస్యలను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రజాప్రతినిధులు సమావేశంలో వివరించారు. వచ్చే శనివారం కాకినాడ సిటీ నియోజకవర్గ సమీక్ష నిర్వహిస్తామని, అధికారులు ఆయా శాఖల పరంగా ఉన్న సమస్యలపై సమగ్ర అవగాహన, సమాచారంతో హాజరు కావాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, సీఈఓ పి.త్రినాథ్, పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

శనైశ్చరా శరణు.. శరణు



మందపల్లి క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

కొత్తపేట: శనైశ్చరా శరణు.. శరణు అంటూ ఆ స్వామి ని భక్తులు కొలిచారు. శని త్రయోదశి పర్వదినం సందర్భంగా కొత్తపేట మండలం మందపల్లి ఉమామందేశ్వర (శనైశ్చర) క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. జాతకంలో శని మహాదశ, అష్టమ శని, అర్ధాష్టమ శని నడుస్తున్న జాతకులు ఈ రోజు శనైశ్చరునికి పూజలు, తైలాభిషేకం చేస్తే శనిదోషం తొలగిపోతుందని భక్తుల నమ్మకం. దీంతో ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం కిటకిటలాడింది. శుక్రవారం రాత్రి నుంచే మందపల్లికి భక్తుల రాక ప్రారంభమైంది. తెల్లవారేసరికి క్రమేపీ పెరిగింది. ఆలయ ప్రాంగణం, వెలుపల, వెనుక పూజల ప్రాంగణంలో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి తైలాభిషేకాలు చేశారు. శనైశ్చర క్షేత్రాన్ని సుమారు 30 వేల మంది దర్శించుకున్నారు. శనైశ్చర స్వామివారిని పోలవరం, మండపేట ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, వేగుళ్ల జోగేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, స్థానిక డీఎస్పీ కేవీ రమణ, వివిధ జిల్లాల రెవెన్యూ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులు దర్శించుకున్నారు. దేవస్థానానికి తైలాభిషేకాలు, ప్రత్యక్ష సేవల ద్వారా రూ.20,78,164, పరోక్ష, ఆన్‌లైన్ సేవల ద్వారా రూ.6,02,500 ఆదాయం వచ్చినట్టు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఈఓ సింగం రాధ తెలిపారు. వానపల్లి పీహెచ్‌సీల సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు.

ఈవీఎం కంట్రోల్, బ్యాలెట్ యూనిట్ల తరలింపు

కాకినాడ సిటీ: ఎన్నికల సంఘం, కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ ఈవీఎం గోదాము నుంచి 50 కంట్రోల్, 50 బ్యాలెట్ యూనిట్లను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు శనివారం తరలించారు. వీటిని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి, పోలీసు భద్రత నడుమ తరలించామని ఆర్డీఓ ఎస్‌వీవీ సత్యనారాయణ తెలిపారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాము భద్రతకు చర్యలు

కాకినాడ సిటీ: ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాము భద్రతకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులను కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రత ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెలా ఈ గోదామును తనిఖీ చేసి, సమగ్ర నివేదిక పంపిస్తున్నామని చెప్పారు. ప్రతి మూడు నెలలకోసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని వివరించారు. కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహసీల్దార్ సీతాపతిరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేస్తున్న, కలెక్టర్ కృతికా శుక్లా

పొలాలకు.. పంపా జలాలు



పంపా నదికి పూజ చేసి నీటిని విడుదల చేస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా



పెరుమాళ్లపురంలో మహిళకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

- ప్రస్తుతం 30 క్యూసెక్కుల నీరు విడుదల
- అవసరాన్ని బట్టి సాగునీటి పెంపు
- నదికి పూజలు చేసిన మంత్రి దాడిశెట్టి రాజా

అన్నవరం: పంపా ఆయకట్టుకు రిజర్వాయర్ నుంచి శని వారం నీటిని విడుదల చేశారు. తొలుత ప్రాజెక్ట్ వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పూజలు చేశారు. అనంతరం నదిలో పసుపు, కుంకుమ, చీర, సారె సమర్పించారు. అనంతరం గేట్లు ఎత్తే చక్రం తిప్పి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతానికి 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, రైతుల అవసరాలను అనుసరించి పెంచుతారని తెలిపారు. వాతావరణం అనుకూలంగా ఉన్నందున ఈ ఏడాది పంపా ఆయకట్టులో 12,500 ఎకరాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తామని మంత్రి రాజా తెలిపారు. వెంటనే ఖరీఫ్ పనులు ప్రారంభించాలని రైతులను కోరారు. ఏ కారణంతోనైనా వానలు కురవకపోతే పుష్కర నుంచి పంపాకు నీటిని విడుదల చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కాలువలో పూడికతీత, అవసరమైన చోట మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంపా నీటిమట్టం ప్రస్తుతం 99.30 అడుగులుగా ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నప్పటికీ అంతే మొత్తంలో నీరు పంపాలోకి వస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామ్‌గోపాల్, తొండంగి వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, సీనియర్ నాయకులు గాబు రాజు అన్నవరం సర్పంచ్ ఎస్.కుమార్ రాజా, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

యనమల ఫౌండేషన్ పేరుతో సీఎస్ఆర్ నిధుల దోపిడీ

తొండంగి: పరిశ్రమల నుంచి కేటాయించే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను యనమల ఫౌండేషన్ పేరుతో మాజీ మంత్రి, టీడీపీ నేత యనమల రామకృష్ణుడు దోచుకున్నారని మంత్రి దాడిశెట్టి రాజా ఆరోపించారు. తొండంగి మండలం పెరుమాళ్లపురంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోన ప్రాంతంలో సెజ్‌కు దాదాపు 20 ఏళ్ల క్రితమే యనమల సొంత భూములతో పాటు పేదల భూములను కూడా లాక్కుని రిజిస్ట్రేషన్ చేయించారని అన్నారు. అసైన్డ్ భూములకు ఎకరాకు రూ.3 లక్షల పరిహారాన్ని మాత్రమే పేదలకు ఇప్పించి, తన భూములకు మాత్రం దాదాపు రూ.15 లక్షలు పొందారని చెప్పారు. నాడు పేదలకు అన్యాయం చేసి, ప్రస్తుతం తనపై నెపం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి రాజా మండిపడ్డారు. సీఎస్ఆర్ నిధులను యనమల ఫౌండేషన్‌కు బదిలీ చేసుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో కోన ప్రాంతంలో దాదాపు 2 వేల ఎకరాలను రైతులకు తిరిగి ఇచ్చామని గుర్తు చేశారు. ఒక్క తొండంగి మండలంలోనే సుమారు 650 ఎకరాలు రైతులకు తిరిగి ఇచ్చామన్నారు.

పారిశ్రామికీకరణకు కేంద్రంగా కోన ప్రాంతం

పోర్టు, పరిశ్రమల రాకతో కోన ప్రాంతం పారిశ్రామికాభివృద్ధికి కేంద్రంగా మారిందని మంత్రి రాజా చెప్పారు. పెరుమాళ్లపురంలో వెయ్యి మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. సీఎస్ఆర్ నిధులను తీర గ్రామాల్లో సీసీ రోడ్లు, విద్య, వైద్య అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వంలో కుల, మత, రాజకీయ వివక్ష చూపకుండా, అందరికీ సంక్షేమ పథకాలు అందించామని, ప్రతి ఇంటికీ మంచి చేశామని తెలిపారు. మంచి జరిగితే తమను ఆదరించాలని కోరారు. అనంతరం స్థానికంగా ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను మంత్రి రాజా ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మేరుగు పద్మలత, తుని ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొయ్యా మురళి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, వైస్ ఎంపీపీ–2 యాదాల రమణ, సర్పంచ్ యాదాల ఉమా రేవతి, పార్టీ సీనియర్ నాయకుడు గాబు రాజు, తహసీల్దార్ బి.సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ పసుపులేటి సతీష్, ఈఓపీఆర్డీ ఎస్.సత్యప్రసాద్, మండల కన్వీనర్ బత్తుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఐడియా.. చదువుకు భరోసా

- ఇన్‌స్పైర్ మనాక్ పోటీలతో సృజనాత్మకతకు పదును
- ఒక్కో విద్యార్థికి రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి
- చదువు పూర్తయ్యేంత వరకూ స్కాలర్‌షిప్
- పాఠశాల స్థాయిలో పరిశోధనలకు ఊతమిస్తున్న ప్రభుత్వం



గత ఏడాది జాతీయ స్థాయికి ఎంపికైన మిషన్ ఫర్ ది మేషన్ ప్రాజెక్టు (ఫైల్)

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఒక్క ఐడియా జీవితాన్ని మార్చేస్తుందన్నట్టు.. విద్యార్థుల మస్తిష్కంలో మెరిసే ఒక్క ఐడియా వారి చదువులకు ఎంతో భరోసాగా నిలవనుంది. ఇంతటి చక్కటి అరుదైన అవకాశాన్ని ఇన్‌స్పైర్ అవార్డ్స్ - మనాక్ పోటీలు అందించనున్నాయి. వీటి ద్వారా శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే మక్కువ పెంచేలా ప్రభుత్వం ప్రత్యేక తోడ్పాటు అందిస్తోంది. ఈ అవార్డుల పేరిట ఏటా వివిధ స్థాయిల్లో సైన్స్ ప్రాజెక్టుల తయారీకి పోటీలు నిర్వహిస్తోంది. తద్వారా విద్యార్థులు తమలో అంతర్లీనంగా ఉన్న మేధోశక్తికి పదును పెట్టేలా ప్రోత్సాహాన్ని అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యాన 2023–24 సంవత్సరానికి ఇన్‌స్పైర్ అవార్డ్స్ - మనాక్ పోటీలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

ప్రాజెక్టు మురిపిస్తే..

సైన్స్ ప్రాజెక్టుకు సంబంధించి విద్యార్థి ఆలోచన నిర్వాహకులను మురిపిస్తే రూ.10 వేల బహుమతి ఇస్తారు. ఆ డబ్బులతో తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుతో సదరు విద్యార్థి జాతీయ స్థాయి వరకూ నిర్వహించే పోటీల్లో పాల్గొనవచ్చు. ఆ ప్రాజెక్టు జాతీయ స్థాయిలో ఎంపికైతే బంపర్ ఆఫర్ తగిలినట్టే. ఆ విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం పూర్తయ్యేంత వరకూ ప్రభుత్వం స్కాలర్‌షిప్‌తో తోడ్పాటు అందిస్తుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలనుకునుకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

వచ్చే నెల 31 వరకూ గడువు

సృజనాత్మకత, నూతనత్వంతో కూడిన పర్యావరణ హితమైన, సామాజిక సమస్యల పరిష్కారం సూచించే విధంగా విద్యార్థులు చక్కటి ఆలోచన చెప్తే చాలు. దానికి ముసాయిదా రూపొందించి, ఇన్‌స్పైర్ మనాక్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. అదే సమయంలో విద్యార్థి పేరు, పాఠశాల యూడైస్ కోడ్, జిల్లా, విద్యార్థి బ్యాంక్ ఖాతా నంబర్ తదితర వివరాలు పొందుపరచాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డు కోసం తమ ఆలోచనలు పంపించవచ్చు. ఆరు నుంచి పదో తరగతి వరకూ 10 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న విద్యార్థులు దీనికి అర్హులు. ప్రతి పాఠశాల నుంచీ ఐదుగురు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వారు పంపించిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి, ఉత్తమమైన వాటిని ఎంపిక చేస్తుంది. ఇలా ఎంపికైన విద్యార్థుల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేస్తారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు వచ్చే నెల 31వ తేదీ వరకూ గడువు ఇచ్చారు.


విద్యార్థులకు ఎంతో ఉపయోగం



ఇన్‌స్పైర్‌లో ఎంపికయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో అనేక అవకాశాలున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సైన్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

– జి.నాగమణి, ఆర్‌జేడీ, పాఠశాల విద్య, కాకినాడ

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

కాకినాడ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 18510 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
తుని	రూ. 900/-	కాకినాడ సిటీ	రూ. 930/-
ప్రత్తిపాడు	రూ. 885/-	కాకినాడ రూరల్	రూ. 930/-
జగ్గంపేట	రూ. 885/-	పెద్దాపురం	రూ. 850/-
పిఠాపురం	రూ. 745/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

- మృతదేహాన్ని తరలించేందుకు వచ్చిన 108
- దానిని ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- మరో ముగ్గురికి గాయాలు



కాపవరం సమీపంలో దెబ్బతిన్న 108 అంబులెన్స్

కొవ్వూరు: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఈ సమయంలో జరిగిన మరో ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. జాతీయ రహదారిపై కొవ్వూరు మండలం కాపవరం గ్రామ శివారు గోవర్ధనగిరిమెట్ట వద్ద శుక్రవారం రాత్రి 11 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఇక్కడ ఓ వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని మహిళ దుర్మరణం పాలైంది. మృతురాలి వయసు 40–45 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఈ మృతదేహాన్ని తరలించేందుకు హైవే పెట్రోలింగ్ సిబ్బంది 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు అంబులెన్స్ రాగా, దానిని రోడ్డు పక్కన ఉంచి సిబ్బంది ఫోన్ మాట్లాడుతున్నారు. ఈ సమయంలో ఆర్టీసీ బస్సు వచ్చి ఆ అంబులెన్స్‌ను వెనుక నుంచి ఢీకొంది. అంబులెన్స్ పాక్షికంగా దెబ్బతింది. 108 డ్రైవర్ ఎలిపే రవికుమార్, టెక్నీషియన్ టి.సుబ్రహ్మణ్యంలు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడే ఉన్న హైవే పెట్రోలింగ్ మొబైల్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ రెండు ప్రమాదాలపై వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై జి.సతీష్ తెలిపారు. క్షతగాత్రులు ముగ్గురూ రాజమహేంద్రవరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. ఆమె వివరాలు తెలిసిన వారు 94407 96623 నంబర్‌లో సంప్రదించాలని ఎస్సై సతీష్ తెలిపారు.

GROUP-II
(Preliminary)
ది. 19-7-2023 వరకు మాత్రమే అడ్మిషన్లు జరుగును
SATYAM STUDY CIRCLE
9849238377
9948645434

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

- రేంజ్ పరిధిలో 3,340 మంది
- కేటగిరీల వారీగా విభజన
- 3,340 షీట్ల సమగ్ర పరిశీలన
- ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్



ఏలూరు వన్‌టౌన్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఐజీ అశోక్‌కుమార్, చిత్రంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

సాక్షి ప్రతినిధి, ఏలూరు: రౌడీషీటర్లపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నేరాల తీవ్రత, రౌడీషీట్ ఉన్న వ్యక్తి నేరం చేస్తున్న తీరు, కేసుల సంఖ్య ఇలా కీలక అంశాలను ప్రామాణికంగా తీసుకుని రౌడీషీటర్లను కేటగిరీవారీగా విభజించనున్నారు. ఏఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్సైలు స్వయంగా ప్రతి షీటర్ పరిస్థితిని పరిశీలించి సమాచారం తెప్పించుకుని ఎస్పీలకు నివేదించేలా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు రేంజ్ పరిధిలోని ఆరు పోలీస్ జిల్లాల్లో 3,340 మంది రౌడీషీటర్లు ఉన్నారు. వీరిలో 80 శాతం మందిపై 15 ఏళ్లుగా రౌడీషీట్ కొనసాగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముందస్తుగా రౌడీషీటర్లపై తీవ్ర నిఘా పెట్టేలా ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్ ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.

సమగ్ర దర్యాప్తు

రౌడీషీటర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు పిలిచి సత్ప్రవర్తనతో మెలగడం, గొడవల్లో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించి పంపిస్తున్నారు. డీఎస్పీలు, ఎస్పీలు కూడా కౌన్సెలింగ్‌లు ఇస్తున్నారు. అలాగే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. ఇదంతా 15 ఏళ్లుగా పోలీస్ శాఖలో రొటీన్‌గా జరుగుతున్న తంతు. రౌడీషీటర్ల నేరాల సంఖ్య, పెండింగ్ కేసులు, ప్రాసిక్యూషన్, రౌడీషీటర్‌కు ఎవరి అండ ఉందనే అంశాలపై సమగ్ర దర్యాప్తు లేదు. ఈ పరిణామాల క్రమంలో నేరాల తీవ్రత కేసుల సంఖ్యకు అనుగుణంగా ఏ, బీ, సీ కేటగిరీలుగా రౌడీషీటర్లను విభజించి చర్యలు తీసుకోనున్నారు. ఇది ఏలూరు రేంజ్‌లో జరుగుతున్న కార్యాచరణ. ఎస్పీలే స్వయంగా ప్రతి షీట్‌ను పరిశీలించి స్థానిక పరిస్థితులు, అధికారుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని, అలాగే అవసరమైతే మరికొందరిపై కొత్తగా రౌడీషీట్‌ను తెరవాలని డీఐజీ ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.

ఆరు జిల్లాల్లో విభజన ప్రక్రియ

రేంజ్ పరిధిలోని కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల పరిధిలో 3,340 మంది రౌడీషీటర్లు ఉన్నారు. వీరిలో వైట్‌కాలర్ నేరస్తులు

జిల్లా	రౌడీషీటర్లు
కృష్ణా	741
పశ్చిమ గోదావరి	340
ఏలూరు	592
తూర్పు గోదావరి	729
బీఆర్ అంబేడ్కర్ కోనసీమ	385
కాకినాడ	553

మొదలు కిరాతక హత్యలు చేసిన వారు అందరిపై రౌడీషీట్లు ఉన్నాయి. ప్రమాదకరమైన రౌడీల ప్రమేయం ఉన్న కేసులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పెండింగ్ కేసుల్లో ట్రయిల్ వేగంగా పూర్తిచేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి జిల్లాలో ఎస్పీ నేతృత్వంలో ఏఎస్పీ, డీఎస్పీలు క్రైమ్ రికార్డులను పరిశీలించడంతో పాటు గత పదేళ్లుగా రౌడీషీటర్ స్థితిగతులు, నేరప్రవృతి, తెరచాటు వ్యవహారాలు ఇలా అన్నికోణాల్లో పరిశీలించి నివేదికలు ఇస్తే ఎస్పీ తుది నిర్ణయం తీసుకుంటారు. రౌడీషీటర్ సత్ప్రవర్తనతో ఉంటే దానికి అనుగుణంగా చర్యలు ఉంటాయి. అలాగే పోక్సో కేసులు, హింసాత్మక ఘటనలకు పాల్పడేవారు, హత్యలు, తరచూ వివాదాలు, దొమ్మిలు చేస్తున్నవారిని గుర్తించి కొత్తగా రౌడీషీట్ తెరవాలని నిర్ణయించారు. ఏ కేటగిరీలో ఏ ప్లస్ రౌడీషీటర్లు, కీలక కేసుల్లో ఉన్న వ్యక్తులు, బీ కేటగిరీలో కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్న వ్యక్తులు, సీ కేటగిరీలో వివాదాలు, గొడవలు, పంచాయితీలు చేస్తున్న రౌడీషీటర్లు ఉండేలా జాబితాలు సిద్ధం చేస్తున్నారు.

నెలలో వివరాలందించేలా..

ఆరు పోలీస్ జిల్లాల్లో రౌడీషీటర్ల కేటగిరీ విభజనకు సమగ్ర పరిశీలన క్షుణ్ణంగా జరుగుతుంది. నెల రోజుల వ్యవధిలో ప్రక్రియను పూర్తిచేసి అన్ని జిల్లాల నుంచి వివరాలు తీసుకుంటాం. రౌడీషీటర్లపై ఉన్న పెండింగ్ కేసులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు.

– జీవీజీ అశోక్‌కుమార్, డీఐజీ

గంజాయి రవాణాపై నిఘా

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ పరిధిలోని జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు. ఏలూరు వన్‌టౌన్ స్టేషన్‌ను ఎస్పీ డీ.మేరీ ప్రశాంతితో కలిసి ఆయన శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రేంజ్‌లో గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కఠిన వైఖరి అవలంబిస్తామన్నారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రవాణాను అరికట్టేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. రేంజ్‌లో నాలుగేళ్లలో 910 గంజాయి కేసులు నమోదు చేసి, రెండు వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేశామన్నారు. 85 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 15 మందిపై పీడీ యాక్టులు నమోదు చేయగా, మరో 605 మందిపై సస్పెక్ట్ షీట్ తెరిచామని చెప్పారు. గంజాయి, మత్తుపదార్థాల రవాణా, విక్రయాల సమాచారం అందించేలా ప్రభుత్వం 14500 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిర్ణయం మేరకు నేరాలు చేసేందుకు భయపడేలా చర్యలు ఉంటాయని డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు.

చేతికందకుండా..



ఆలమూరులో ఏడు అడుగుల మేర పెరిగిన కంద మొక్క

ఆలమూరు: కంద మొక్క సాధారణంగా మూడు నుంచి మూడున్నర అడుగుల మాత్రమే పెరుగుతోంది. కానీ ఆలమూరులోని మాజీ సర్పంచ్ దువ్వాసి సుబ్బారావు ఇంటి పెరట్లో పెంచిన కంద మొక్క ఏడు అడుగులు పెరిగి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ కంద మొక్కకు ఏవిధమైన రసాయన ఎరువులు వాడకుండా కేవలం పశువుల పెంటను వేశానని యజమాని సుబ్బారావు చెబుతున్నారు. దీని దిగుబడీ ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్నానని అన్నారు. దీనిపై ఉద్యాన శాఖ అధికారి జి.కోటేశ్వరరావును వివరణ కోరగా భూమిలో పోషకాలు అత్యధికంగా ఉండడం, నీడలో మొక్క పెరగడం కానీ, జన్యుపరమైన పరివర్తనలో మొక్క పెరుగుదలకు కారణమని అన్నారు.

మాణిక్యాంబా.. మనసా స్మరామి





ద్రాక్షారామ ప్రధాన రహదారిపై శోభాయాత్ర, అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రులు కొట్టు సత్యనారాయణ, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

- తొలిసారిగా శాకంబరిగా అమ్మవారు
- సారె సమర్పించిన మంత్రులు సత్యనారాయణ, వేణు

రామచంద్రపురం రూరల్: దక్షిణ కాశీగా అలరారుతున్న ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయంలో మాణిక్యాంబా అమ్మవారిని చరిత్రలో తొలిసారిగా శాకంబరిగా అలంకరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వరలక్ష్మి దంపతులతో కలసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు చీర, సారె సమర్పించారు. ముందుగా కేరళ నృత్యాలు, కోలాటం, మంగళ వాయిద్యాలతో దక్షగుండం నుంచి ఆలయం వరకూ శోభాయాత్ర నిర్వహించారు. మంత్రులు శిరస్సున అమ్మవారికి సమర్పించే నూతన వస్త్రాలు పెట్టుకుని ముందుకు సాగారు. ఆలయం వద్ద ఈఓ పితాని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి మహిళలు స్వీట్లు, పండ్లు సమర్పించారు. అమ్మవారు, స్వామి వార్లను మంత్రులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రులకు అన్నవరం దేవస్థానం ఈఓ చంద్రశేఖర్ ఆజాద్, ఆర్జేసీ సురేష్‌బాబు, డీసీ విజయరాజు, డీఈఓ సత్యనారాయణ, ఈఓ తారకేశ్వరరావు స్వామివారి జ్ఞాపికలను అందజేశారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఎంపీటీసీ నున్న సత్యవతి, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీలు అంబటి భవాని, పంపన నాగమణి, వైస్ ఎంపీపీ శాకా బాబీ, సర్పంచులు అంబటి తుకారం, పెమ్మిరెడ్డి దొరబాబు, అనిశెట్టి రామకృష్ణ, యళ్లమిల్లి సతీష్‌కుమారి, ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, ఏపీఈడబ్ల్యూడీసీ డైరెక్టర్ టేకుమూడి సుజాత పాల్గొన్నారు.



శాకంబరీ దేవి అవతారంలో ద్రాక్షారామ మాణిక్యాంబా అమ్మవారు

పీజీ సెట్‌లో 'శ్రీప్రకాష్' ప్రతిభ



కె.రేష్మ



ఎస్ఎస్‌డీ వరప్రసాద్



పార్థసారథి అయ్యంగార్

తుని: స్థానిక శ్రీప్రకాష్ కళాశాల విద్యార్థులు ఏపీ పీజీ సెట్‌లో ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ కె.వీర్రాజు తెలిపారు. శనివారం ప్రకటించిన ఫలితాల్లో కెమిస్ట్రీలో కె.రేష్మ 5వ ర్యాంకు, ఎస్.శృతి 32, జువాలజీలో ఇ.పార్థసారథి అయ్యంగార్ 52, ఎలక్ట్రానిక్స్‌లో ఎస్ఎస్‌డీ వరప్రసాద్ 42, కంప్యూటర్స్‌లో కె.సౌమ్య 51, సైకాలజీలో అంబటి ఆదిత్య నాగలహరి 66, లైఫ్ సైన్స్ విభాగంలో టి.సౌజన్య 128 ర్యాంకు సాధించారన్నారు. తమ కళాశాలలో బ్యాచిలర్ డిగ్రీతో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు మంచి ర్యాంకులు పొందారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ పి.సుబ్బారావు అభినందించారు.

ఆదిత్య విద్యార్థుల విజయకేతనం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఏపీ పీజీసెట్–23లో వివిధ సబ్జెక్టుల్లో పదిలోపు 19 ర్యాంకులు, వంద లోపు 93 ర్యాంకులు సాధించి తమ విద్యార్థులు ప్రతిభ చూపారని స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ బీవీఎల్ నాయుడు శనివారం తెలిపారు. జీవశాస్త్రంలో ప్రథమ, గణిత శాస్త్రం విభాగంలో ప్రథమ ర్యాంకులతో పాటు 3, 5, 7 ర్యాంకులు, భౌతిక శాస్త్రంలో 2, 8, రసాయన శాస్త్రంలో 2, 8, 9, 10, గణాంక శాస్త్రంలో 7, 9 ర్యాంకులు, కంప్యూటర్ సైన్స్‌లో 3, 7, 9, 10, ఎలక్ట్రానిక్స్ విభాగంలో 4, 5 ర్యాంకులు సాధించారన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాల కార్యదర్శి సుగుణారెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కరుణ అభినందించారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ VEDA Educational Consultancy: For B.E /B.Tech / B.Pharm / Pharm - D / B.B. A+ M.B.A / M.S Food Science, M.BA / M.Sc / M.A. / Ph.D Seats in AU Campus / Universities / Colleges. Ph : 93475 62708 [V-794575]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLi.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2014]

Real Estate

FLAT FOR SALE

■ రాజమండ్రి జె.ఎన్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-2017]

■ Luxury Flats 2 & 3 BHK with quality construction with all facilities at reasonable price in Katari Residency, Back side of TTD Function Hall Pindiproluvari Street, Balajicheruvu Centre, Kakinada. ✆ : 98480 47799 [R-70]

■ కాకినాడ, గాంధీనగర్ మాధవరావు వీధిలో (పాత పోస్టాఫీసు వీధి) A.M.స్వామి ప్యారడైజ్ ఫామ్స్ అపార్టుమెంటు నందు 3 BHK 1800 Sft. & 1856 Sft. ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ (ఫ్లోర్‌కు 2 మాత్రమే) కారు పార్కింగ్‌తో అమ్మకము. Ready to Occupy. 94401 77259 [R-74]

HOUSE FOR SALE

■ రాజమండ్రి, కొంతమూరులో 111 చ॥గ॥ WF గృహ ప్రవేశానికి సిద్ధం E/F 122 & 183 చ॥గ॥ నూతన నిర్మాణంలో గల ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ : 97051 07150 & 93929 09334 [R-24]

GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1450 చ॥గ॥)లో 8000 చ॥ అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥ గ॥లు) నెలకు లక్షకు పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకం. 2000 వేల నోట్లు అయితే తీసుకోబడును ✆ : 99493 43008 [R-99]

BUILDING FOR SALE

■ కాకినాడ రూరల్ కొవ్వాడ మెయిన్ రోడ్డులో 213 చ.గ. స్థలంలో S/F బల్డింగ్ G+1-2BHK+2 Shops అమ్మకమునకు కలదు. ✆ : 90000 09016 [R-1861]

PLOT FOR SALE

■ రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కి 5 కి॥మీ॥ దూరంలో బుచ్చింపేట గ్రామంలో గజం కేవలం 3,500/– మాత్రమే. సంప్రదించండి: 90590 91156. [C-1216585]

■ ధవళేశ్వరం, ముత్యాలమ్మ నగర్‌లో 4 హౌస్ సైట్స్ మొత్తం 870 చ॥అ॥ (LRS అప్రూవల్) అపార్టుమెంట్ డెవలప్‌మెంట్‌కు లేదా మొత్తంగా గానీ విడివిడిగా అమ్మబడును. ✆ : 62811 75762, గుంటూరు [R-4643]

■ తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మెయిన్ రోడ్డు ఆనుకుని విక్టరీ బజార్ వెనక నివాస మరియు వ్యాపారానికి అనువుగా 1300,450,300,150 చ॥గ॥ అమ్మకమునకు కలదు. సం.ప్ర .83090 25067 [P-1167166]

SITE FOR SALE

■ కొవ్వూరు గౌతమినగర్, రెసిడెన్షియల్ ఏరియాలో 300 చ.గజాలు స్థలం అమ్మకం. సంప్ర: ✆ 6305844613. [B-786396]

■ కాకినాడ, భానుగుడి , 80 అ॥లు మిలట్రీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్‌సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు సూరంపాలెం, యానాం రోడ్డు, ఉప్పాడ బీచ్ రోడ్డులో కలవు. పి.ఎ.స్వామి. ✆ : 98481 07949 [R-47]

■ Kakinada రామారావుపేట Union Bank ప్రక్కన Gowthami Apartment Block 4 లో T3 (E.F) 2 BHK (Plinth Area 700 Sq.Ft) 47 Sq yds Undivided Share స్థలంతో అమ్మకమునకు కలదు. ✆ : 63013 57363, 63021 11844 [R-1842]

స్థలం అమ్మబడును

■ రాజమండ్రి – దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. (గజం 11,000) సెల్: 8885559808, 8885499099. [C-785907]

Services

FOR SALE

■ మండపేటలో గల రెండు అంతస్తుల మేడ అమ్మబడును, స్థలం విస్తీర్ణం 180 గజాలు, సంప్రదించాలసిన సంబరు 8886963636 [WB-17093]

■ రాజమండ్రిలో నాణ్యత కలిగిన 15000 Sft (7200 Sft, 1800 Sft, 3600 Sft, 2400 Sft) బ్లూ కలర్ షీట్స్ గల షెడ్స్ మెటీరియల్ విడిగా గాని, ఏకమొత్తంగా గాని అమ్మబడును. 98497 46029, 888 666 1668 [R-49]

BUSINESS OFFER

■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యం వహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168. [T-1191473]

■ హైదరాబాద్ లో కొత్తగా ప్రారంభించిన కంపెనీ కొరకు బిజినెస్ పార్టనర్స్ & ఇన్వెస్టర్స్ (పెట్టుబడి దారులు) కావలెను. రమ్య : 8143614379 [HA-13942]

MARRIAGE BUREAU

■ డాక్టర్స్, ఇంజనీర్స్, గవర్నమెంట్ ఎంప్లాయ్స్ ప్రైవేట్ ఎంప్లాయ్స్, వధూవరులకు క్రిస్టియన్ 1st, 2nd సంబంధాలు చూడబడును మరియు మాల, హిందూ కూడా చూడబడును. ✆ : 77949 11019 [R-100]

వరుడు కావలెను

■ బ్రాహ్మణ్/విడో/58Y/తెల్లని ఛాయ/ Govt. Employee/Own House గల పిల్లలు లేని వధువుకు వరుడుకావలెను. సంప్రదించండి సెల్: 9121509718. [T-4439]

ASTROLOGY

■ ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమో కోర్సులు తేది.29-07-23 క్లాసులు ప్రారంభము. Ct : (1) గీతా విద్యాలయం, అమలాపురం, 94928 13554. (2) వెంకటేశ్వర నగర్ పార్క్ వద్ద రాజమండ్రి సెల్ : 99666 66659 – J. శ్రీనివాస్, www.icasindia.org [V- 7457]

Wanted

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 7702553782. [T-774207]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి MF ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000–35000/– ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 79953 74999. [HA-395]

■ పైడా కాలేజిలో పనిచేయుటకు Transport In-charge, Transport Supervisor కావలెను. వివరాలకు ఫోన్ నెం: 9490620156 [HA-3610]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-11279]

■ MS కంపెనీ నందు ఇంటి నుంచి పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్‌వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ ఫిమేల్, Qly: 10th, జీతం: 16,000 -18,000, Ph: 9948969231, 8008860389 [HA-400]

■ శ్రీసాయిరాం హోమ్‌కేర్ Hydలో శ్రీమంతుల ఇండ్లలో ఇంటిపని వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసు కొనుటకు స్త్రీ/పు.కావలెను. జీతం: 18000/- ఏజెంట్ కమీషన్ 7K. 9666001826, 9666001827 [H-189361]

■ రాజమండ్రి నందం గనిరాజు జంక్షన్‌లో ఇండియన్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. కాంటాక్ట్ : 98481 69562 [R-4647]

■ Experienced, Qualified Teachers to teach All Subjects Primary School Maths, PS. Sadhana High School, Tilak St., Kakinada. ✆98482 26333 [R-101]

■ We Require Accountant. Sales Executives & Workers at Distribution Point in Hosiery Goods & Experience required. Cell : 80991 08960. Near Forest Kalyanamandapam. RJY. [R-5994]

■ కాకినాడ ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయుటకు 30–40 సం॥ ఆడ పనిమనిషి కావలెను. వసతి భోజనం. జీతం కలదు. సెల్ : 96038 18333. [R-1871]

■ Hydలో 24 గం॥ ఇంట్లోనే ఉంటూ వంట, ఇంటి పని, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు స్త్రీలు కావలెను. వ॥ 18 to 45. జీతం : 15000-25000, భోజన వసతి ఫ్రీ ✆ 73864 44217, 96661 28467 [B-786379]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ హన్మకొండజిల్లాలోని స్వచ్ఛంద సంస్థలో వాచ్‌మెన్‌గా పనిచేయుటకు పురుషులు 45 సం॥లపై వయస్సు గల వారు కావలెను. భోజనము+ వసతి కల్పించబడును. నెలకు రూ.6000/- ఇవ్వబడును. 9849038142. [WA-13190]

■ ఏ విధమైన డిపాజిట్ లేకుండా మా ఉచిత ఏజెన్సీ పొంది, మార్కెటింగ్ చేయడం ద్వారా నెలకు అధిక ఆదాయం పొందండి. Ph: 63040 70979 [B-1193472]

■ హన్మకొండజిల్లాలోని స్వచ్ఛంద సంస్థలో మగ పిల్లలకు పనిచేయుటకు మగవాళ్ళు 45సం॥ల వయస్సు గల వారు కావలెను. భోజనము+ వసతి కల్పించబడును. నెలకు రూ.7000/- ఇవ్వబడును. 9849038142. [WA-13191]

■ ఈస్ట్ గోదావరి జిల్లాలో, మండలాల వారీగా హార్టికల్చర్ & అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. సెల్ : 9493103239. [A-2584]

■ TATA ACE పై, పనిచేయుటకు డ్రైవర్ కావలెను. జీతం : రూ.15,000/- నుండి రూ.18,000/- వరకు. సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 96401 43650 [R-51]

■ ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (10th పాస్, జీతం : 12,000/–) సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (డిగ్రీ పాస్, జీతం : 14,000) 8 Hrs డ్యూటీ. ఆసక్తి గలవారు తమ బయోడేటాను 89888 49994 కు వాట్సాప్ చేయగలరు [R-15591]

■ M/s. Seema Chahal Security Agency Urgently Required D.G.R.Ex Servicemen Guard's for Indian Oil Pipeline Contact :- Prathap, Field Officer. ✆ : 80741 43686, 93472 96782 [R-1199398]

■ Wanted Marketing Vice Principals, Class Incharges, Qualification: Any Degree, Salary: 12000/- to 20000/- Experienced Persons Preferrable, Age: 25 to 45. Job Location: Rajahmundry. Master Minds College. Contact: 92487 33370 [G-4457]

■ ★ I.T.I. డిప్లమో, ఇంజనీరింగ్ వారికి టూ వీలర్ టెక్నీషియన్‌గా ట్రైనింగ్ ఇవ్వబడును. అనుభవం గలవారికి మా వద్ద అవకాశం ఇవ్వబడును. ★ ఫ్లోర్ ఇన్‌ఛార్జ్, కస్టమర్ కేర్ ఇన్‌ఛార్జ్ కావలెను. ★ హెల్పర్స్, బాయ్స్ & గర్ల్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ★ సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 81434 12349 [R-50]

■ ఇంటర్ ఏనీ గ్రూప్ పాసైన వారికి 100% ఉద్యోగ అవకాశాలు గల జనరల్ నర్సింగ్ (GNM), DMLT, DOA (అప్తమాలజీ), డయాలసిస్ మొ॥ పారా మెడికల్ కోర్సుల్లో చేరివెను వెంటనే ఉద్యోగం పొందండి. కాకినాడ. ✆ : 98488 51528, 63054 71254 [R-92]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి 3 సం॥ల పాప పనులు చేయుటకు ఒక స్త్రీ, ఇంటి పనులు చేయుటకు ఒక స్త్రీ 22 సం॥ల నుండి 45 సం॥లు వయస్సు గలవారు కావలెను. పెన్షన్ తీసుకునే వారు సంప్రదించవద్దు.✆ : 90638 51568, 88865 50044 [R-88]

■ అర్జెంట్‌గా సౌదికి కమీషన్ బేసిక్‌పై L డ్రైవర్స్, కువైట్, ఖతార్, ఒమన్, దుబాయ్‌కు లేబర్, ANM నర్స్ కావలెను. పాస్‌పోర్ట్ తప్పని సరి. LIC: B-0473/MUM/Part/1000+/5/8502/2009 ✆ : 94945 60315 [R-96]

■ Wanted Staff : ITI - 6 Nos, Polytechnic - 6 Nos, Intermediate Candidates - 6 Nos. Mechanical & Electrical & Instrument Mechanism Candidates. Salary : Rs. 10,000-12,000. Freshers can also apply. Salary under 'Negotiable'. Tirumalesa Logistics, KKD. Cell : 92462 28308, 90104 42857 [R-98]

■ Wanted all subject lecturers for College and Teachers for School, Sanskrit, English, Maths, PS and NS are also the key subjects. A demo will be required, and the salary will rely on it. At New Mother Teresa School, Vakalapudi, Kakinada, and the KTC Educational & Residential Campus, Bramhanandapuram, Samalkot Mandal. Cont: 98663 96668, 95532 75188 [R-81]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-

అదనపు లైనుకు రూ. : 90/-

GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం - 9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట : సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010